# జమీన్‌రైతు

స్థాపకులు: నెల్లూరు వెంకట రామానాయుడుగారు


మేనేజింగ్ ఎడిటర్: నెల్లూరు శ్రీరామమూర్తి

ESTD. 1930
Regd. No. H. NL. 18
సంపుటి: 59 సంచిక: 47
25-11-1988
నెల్లూరు
శుక్రవారం
14 పేజీలు రూపాయి




1975 జూలై 4 తేది అనాటి ముఖ్యమంత్రి జలగం వెంగళరావు శంకుస్థాపన చేయకముందు సోమశిల ప్రాజెక్టు ప్రదేశ సుందర దృశ్యం

◂సోమశిల▸



రేపు (26తేది) ముఖ్యమంత్రి ఎన్.టి. రామారావు ప్రజలకు అంకితం చేయబోతున్న పూర్తి అయిన అసంపూర్ణ సోమశిల ప్రాజెక్టు చిత్రం

# అగర్వాల్ కోసం ఇంత ఆగమెందుకు?

**మా రాజకీయ పరిశీలకుడు**

లోకాయుక్త నియామకం పేరుతో ఒక పెద్ద రాజకీయ సంక్షోభం సృష్టించడంలో ముఖ్యమంత్రి ఎన్. టి. రామారావు సఫలీకృతులైనారు. ఆందోళనలుగా రూపుదిద్దుకొంటున్న శిస్తువసూళ్లు, ఆర్. టి. సి. బస్‌ఛార్జీల పెంపు, పాలధరల పెంపువంటి సమస్యలనుంచి ప్రజల దృష్టి మళ్ళించడానికి మంచి ఎత్తుగడే వేశారు! తనకు తనపార్టీకి చిక్కు, చీకాకు ఎదురైనప్పుడల్లా ఇటువంటి రాజకీయ వివాదాలు కల్పించి, ప్రజలను మభ్యపరచడంలో ఆయనకున్న ప్రజ్ఞాపాటవం దాన్ని ఇప్పుడు మరొకసారి ప్రదర్శించారు.

నిజానికి లోకాయుక్త అంత ప్రాధాన్యత కల్గిన పదవేంకాదు. రాజకీయవాదులలో అవినీతిని అదుపుచేయడానికి ఉద్దేశించిన ఈ సంస్థ ఇప్పటివరకు ఒక్క మంత్రినో, ఎమ్మెల్యేనో మందలించిన సాదృశ్యంలేదు. అధికారంలో వున్నవారి ఆగ్రహానికిగురైన ఉద్యోగుల ప్రాణంతోడడానికే, పిరికివాళ్ల మంగళ్లపంట పండించడానికే ఇది వుపయోగపడుతుంది. అప్పుడు సాంబశివరావు వంటి పరిణతికల్గిన న్యాయమూర్తి సారథ్యంలో నడిచిందికాబట్టి దానికి ఇంకా ఆమాత్రం గౌరవమైనా నిలబడి వుంది.



ఇట్లా దణ్ణంతో దాసోహం అనగలిగితే 'అన్న' గారవే పురవదుగదా!

ఇంతటి చిన్నపదవి నియామకానికి ఇంత పెద్ద రభస సృష్టించడం ఒక్క ఎన్టీఆర్‌కే చెల్లు. ఈ నియామకం చేయాల్సింది గవర్నరు; అయితే ఆమె మంత్రివర్గం సిఫార్సుకు కట్టుబడేవుండాలి. నియామకపు ఫైలు గవర్నర్‌కు చేరకముందే ఎన్టీఆర్ లోకాయుక్తగా ఢిల్లీ హైకోర్టు మాజీ న్యాయమూర్తి శ్రీ ఆర్ ఎన్ అగర్వాల్‌ను నియమించినట్లు ప్రకటించి, ప్రమాణ స్వీకారోత్సవానికి సన్నాహాలు చేసేశారు. అగర్వాల్‌గారు ఢిల్లీ నుంచి హైదరాబాదువచ్చి ప్రభుత్వ అతిథి గృహంలో విడిదిచేశారు.

తీరాచూస్తే ఈ నియామకంపై మంత్రివర్గ తీర్మానంలేదు. ఎన్టీఆర్ దృష్టిలో సర్వం తానుతప్ప, మంత్రివర్గమంటూ ఏదీలేకపోవచ్చు; కానీ గవర్నర్ చూసేది చట్టమేగదా! చట్టంప్రకారం మంత్రిమండలి సిఫార్సులేని ఫైలును తానెందుకు పరిశీలించాలని తిప్పిపంపింది. దానితోపాటుగా, నియామకానికి ముందే ప్రమాణస్వీకారోత్సవ ఏర్పాట్లు సమంజసమా అని ప్రశ్నించింది.

తాననుకున్నపని జరగకపోయేసరికి అన్న ఆగ్రహోదగ్రుడైనాడు. అసాధారణ రీతిలో 23 మంది మంత్రులచేత సమైక్య ప్రకటనలిప్పించడం, రాష్ట్రపతికి టెలెక్సులు పంపడం, పార్లమెంటులో ప్రస్తావింపచేయడం వంటివన్నీ చేశారు. ప్రభుత్వ నిర్వహణకు గవర్నరు రాజకీయ కారణాలతో ప్రతిబంధకం ఏర్పరుస్తుందన్న అభిప్రాయాన్ని ప్రజలలో కల్పించడానికి యత్నించారు. దీనికి తగినట్లే గవర్నరు రెండవసారికూడా ఫైలు తిప్పిపంపింది. ఇప్పటికీ మంత్రివర్గ తీర్మానం లేదన్నది ఆమె ప్రధాన అభ్యంతరం.

గవర్నర్ ఇప్పటివరకు ఈ ఫైలుపై వివరణలు కోరిందేకాని, తిరస్కరించలేదు. రాజ్యాంగాధినేత అయిన గవర్నర్‌కు వివరణలు కోరే హక్కు రాజ్యాంగబద్ధంగా సంక్రమించింది. ఈలోగా ఏదో కొంప అంటుకపోతున్నట్లు ముఖ్యమంత్రి ఆగం చేయడం విచిత్రంగా, విడ్డూరంగా వుందని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. మొత్తం మీద ఈ సంఘటన రాష్ట్రంలో పెద్ద సంచలనం రేకెత్తించింది. తెలుగుదేశంతో పాటు సహజంగానే తోకపార్టీలు. బిజెపి, సిపిఎం, జనతాదళ్ చేతులు కల్పాయి.

—కొరవ 8వ పేజీలో




## ఆహ్వానం

30-11-88 తేది రాత్రి 8 గంటలకు
మా షోరూంలోనే స్కీం "డ్రా" జరుగుతుంది.

జిల్లా జడ్జి
శ్రీ ఎస్. జయరామిరెడ్డిగారు 'డ్రా' తీస్తారు

మీ అందరిసహకారంతోనే ఈపథకం విజయవంతమైంది
ఈ పథకం ముగింపు సందర్భంలో మీ అందరూ
వస్తేనే మాకానందం!

విజేతలు మీరేకావడానికి ఇంకా నాలుగురోజులు
అవకాశం వుంది!

ఆఖరిక్షణంలో మీ అదృష్టం పరీక్షించుకోండి!

రు. 200 లకు వస్త్రములు కొనండి.
రు. 30,000 ల ఉచిత బహుమతులు పొందండి.

ప్రథమ బహుమతి : హీరో హోండా మోటార్‌సైకిల్
ద్వితీయ బహుమతి : కెల్వినేటర్ ఫ్రిజ్
తృతీయ బహుమతి : 20 వాల్‌క్లాక్స్ 20 మెంబర్లకు

## విమల్ శిల్క్ హౌస్
కాప్రవీధి * నెల్లూరు-1
డీలర్స్: రేమాండ్స్ • విమల్ • డిగ్‌జాం • గ్వాలియర్

# తుఫానులను తట్టుకోవాలంటే సపోటాతోటల పెంపకం మేలు!

ప్రస్తుతం వ్యవసాయం పెగత దంగా ...తో పోల్చుకుంటే అంత లాభసాటిగాలేదు అనేది అందరికి తెలిసిన విషయమే. దానికి ...కారణాలు ఏవైనా వ్యవసాయ కూలీలతో ...రోజు అవసరంలేని, తక్కువ శ్రమ పని ...చేసే పండ్లతోటలవైపు ఎక్కువ మంది ...రైతులు మొగ్గు చూపుతున్నారు.

నెల్లూరుజిల్లాలో అధిక వర్షం ...తుఫానులు ఋతుపవనాలవల్ల (62 శాతం) ...పడుతుంది. అదిగాక అక్టోబరు, నవంబరు నెలలు అంటేనే తుఫాను నెలలుగా పేరు ...ది. ఈ విపత్కర పరిస్థితిని తట్టుకునేం ...కు సరియైన యాజమాన్య పద్ధతులను ...రైతాంగం అవలంబించాల్సిన అవసరం ...ంతైనావుంది.

గతంలో నెల్లూరుజిల్లాలో వివిధరకాల పండ్లతోటలు తుఫాను తాకిడికి దెబ్బ తిన్నంతగా సపోటాతోటలు దెబ్బతినలేదు.

డాక్టర్
సిద్దారెడ్డి ఈశ్వరరెడ్డి
ఎం. ఎస్‌సి. (అగ్రి).. పిహెచ్.డి.

బహుశ సపోటాకొమ్మలు ఎక్కువ నార గలిగి వంగే గుణం కలిగివున్నందున తుఫాను తాకిడికిగూడా కొమ్మలు వంగిన వేగాని ఎక్కువగా విరిగి తోటలకు నష్టం కలుగలేదు.

అంటే తుఫాను తాకిడికి గురి అయ్యే నెల్లూరుజిల్లాలో సపోటాతోటల పెంపకం లాభసాటిగ ఉండగలదనుకోవచ్చు.

మనరాష్ట్రంలో సపోటాను రెండువేల ఎకరాల విస్తీర్ణంలో సాగుచేస్తున్నారు. సరియైన సాగుపద్ధతులను పాటించి మంచి రకాలను సాగుచేసినట్లయితే సపోటా పెంపకం మంచి ఆదాయాన్ని ఇవ్వగలదు.

## వాతావరణం, నేలలు

సముద్రతీర ప్రాంతాలు సపోటాకు చాలా అనువుగావుంటాయి. ఇది సముద్ర మట్టంనుంచి 1200 మీటర్ల ఎత్తువరకు పెరిగే ఉష్ణమండలపు పంట.

సపోటా వివిధరకాలభూముల్లో దక్కగా

—తరువాయి 18వ పేజీలో


# అంచనాలను మించి యిచ్చేది గ్రోమోర్




ఎందువల్లనంటే, ప్రతి గ్రోమోర్ 28-28-0 బస్తాలోను 28 కిలోల పోషకపదార్థాలు-ఏ, ఇతర కాంప్లెక్స్ ఎరువులోను లేనంత నత్రజని-14 కిలోలు, కనుక శ్రేష్ఠమైన, బంగారు పంట రాలగలదు.

అంతేకాదు....

- భాస్వరం, నత్రజని అత్యధికంగా సమపాళ్ళలో వున్న ఒకే ఒక ఎరువు.
- దమ్ములోనేకాక పైరుమీద కూడా వేయుటకు అనువైనది.
- ప్రతి గ్రోమోర్ 28-28-0 బస్తాలోను 50 కిలోల ఎరువు! చాలా వాటిలోలా 40 కిలోలు కాదు.
- గ్రోమోర్ 28-28-0లో నత్రజని అమ్మోనియా రూపంలోనేగాక అమైడ్ (యూరియా) రూపంలో కూడా వుంది. అందువలన, నత్రజని అమ్మోనియా రూపంలో ఎక్కువ కాలం మొక్కలకు లభ్యమవుతూ వుంటుంది.

గ్రోమోర్ 28-28-0 చేనుకు చేవ, రైతుకు రొక్కం-గ్రోమోర్

ODM 828 TO/8




# పోలీసులలో అవినీతి రూపుమాపుతాడట హోంమంత్రి- ఎంత పిచ్చివాడండీ!

రాష్ట్రంలో పోలీసు సిబ్బందికి పక్కా కాలనీలను గృహసముదాయాలను ఏర్పరచాలని ప్రభుత్వం భావిస్తున్నప్పటికీ, (దక్షిణ 20 శాతం ఎందుకు వద్దనుకున్నారో) కొన్నిచోట్ల లభిస్తున్న స్థలాలు లభించకపోవడంతో పోలీస్‌క్వార్టర్ల నిర్మాణవిషయంలో ఆలస్యంకావడం జరుగుతున్నదని రాష్ట్రహోంశాఖ మంత్రి శ్రీ కోడెల శివప్రసాదరావు 20తేది నెల్లూరులో చెప్పారు. ముప్పైలక్షల రూపాయల ఖర్చుతో నెల్లూరులో నిర్మించిన 72పోలీసు గృహసముదాయానికి ఆయన ప్రారంభోత్సవం చేశారు.

స్థానిక పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్‌లో నెల్లూరు జిల్లా క్రీడోత్సవాల సందర్భంగా ఏర్పాటయిన కార్యక్రమంలో మంత్రి శ్రీ కోడెల శివప్రసాదరావు ప్రసంగిస్తూ- పోలీసు గృహసముదాయం నిర్మాణానికి అనువుగా ఆయాప్రాంతాలలో ఆయా స్థలాలు కేటాయించినట్లయితే పోలీసులకు గృహవసతికల్పించడానికి సిద్ధంగావున్నామనికూడా చెప్పారు.

కానిస్టేబుల్‌కు లక్షరూపాయలు, హెడ్ కానిస్టేబుల్, సబ్‌ఇనస్పెక్టర్లకు రెండు లక్షలు, సర్కిల్‌ఇనస్పెక్టర్, డి.యస్.పి.లకు మూడు లక్షలు, ఐ.పి.యస్. పోలీస్ అధికారులకు అయిదు లక్షల రూపాయలు జీవిత బీమా రక్షణ ప్రభుత్వం కల్పిస్తున్నట్లు, ఆసిబ్బంది ప్రీమియంను ప్రభుత్వమేచెల్లిస్తుందని మంత్రి తెలిపారు. క్రీడలలోనైపుణ్యం కలవారికి పోలీస్ రిక్రూట్‌మెంట్‌లో ప్రాధాన్యత కల్పిస్తామని మంత్రి అన్నారు. గ్రామీణప్రాంతాల్లో వర్గవైషమ్యాలను నిర్మూలించడంలో పోలీస్ సూపరింటెండెంట్ శ్రీ పి. పూర్ణచంద్రరావు చేస్తున్న కృషిని శ్రీ శివప్రసాదరావు అభినందించారు.

పోలీస్ వ్యవస్థలో అవినీతికి పాల్పడే అధికారులను కఠినంగా శిక్షించగలమని; పోలీస్‌వ్యవస్థ పటిష్ఠంగా పనిచేయడానికి ప్రజల సహాయసహకారాలు అవసరమని మంత్రి అన్నారు.

పోలీసులలో అవినీతి రూపుమాపుతానని హోంమంత్రి చెపుంటే ఎంత పిచ్చివాడండీ అని ప్రక్కనున్న పోలీసులే వినబడకుండా ప్రక్కన నవ్వారు.

నెల్లూరుజిల్లాలో నూటఏనభై పోలీస్ కానిస్టేబుల్ ఖాళీలను భర్తీచేయవలసి వుందని; ఖాళీలను భర్తీచేసిన తర్వాత పోలీస్ వ్యవస్థను మరింత పటిష్ఠంగా

## సింహపురి

రూపొందించగలమనేఆశాభావాన్ని వ్యక్తం చేశారు శ్రీ శివప్రసాదరావు. పోస్టింగులు ఎందుకు ఆలస్యమౌతున్నాయో ఆయన చెప్పలేదు.

—తరువాయి 10వ పేజీలో



పి. ఆర్. రెడ్డి

625 కోట్ల రూపాయల పెట్టుబడితో కాకినాడలో నెలకొల్పబడుతున్న నాగార్జున ఫెర్టిలైజర్సులో ఫైనాన్స్ - అకౌంట్సు విభాగం మేనేజరుగావున్న శ్రీ పి. ఆర్. రెడ్డి-ఫ్యాక్టరీ యంత్రసామగ్రికి ప్రపంచ వ్యాప్తంగా పిలువబడిన 200 కోట్ల రూపాయల విలువగల టెండర్ల పరిశీలనకు 11 తేది రోంకు బయలుదేరిపోయారు. అంతకు ముందు 'ఇఫ్కో' లో పనిచేస్తున్నపుడు శ్రీ రెడ్డి కంపెనీ తరపున 1977 లో ఒకసారి, 1985 లో మరొకసారి విదేశాలకు పోయివచ్చారు. ఇది మూడవసారి; ఆయన రోంలో రెండుమాసాలపాటు వుంటారట.

శ్రీ పి. ఆర్. రెడ్డి వెంకటగిరి తాలూకా శీర్ణంపాడువాసి; జమీందారీ తోద్యమ పోరుదు స్వర్గీయ పెట్టూరు గోవిందరెడ్డి మూడవ కుమారుడు; వెంకటగిరిసమితి మాజీ అధ్యక్షుడు శ్రీ రాఘవరెడ్డి తమ్ముడు. చిరకాలంగా 'జమీన్‌రైతు' పాఠకుడు.

పి. ఆర్. రెడ్డి ఇంకా వున్నతస్థితికి రావాలని మా ఆకాంక్ష.


## సులభవాయిదాలలో లభించును

KONARK T.V.



West Germany Technology

1) కలర్ టి. వి.కి రూ. 850/- ముందుగా చెల్లించండి!
2) 20" బ్లాక్ & వైట్ టి.వి.కి రూ. 240/- చెల్లించండి!
3) 14" పోర్టబుల్ టి. వి. కి రూ. 150/- ముందు చెల్లించండి!
4) రెఫ్రిజిరేటర్‌కు రూ. 410/- ముందు చెల్లించండి!

మిగిలిన మొత్తము సులభవాయిదాలలో చెల్లించవచ్చును.

వివరములకు ఫోన్ : 7405

M/s. SOMETHING SPECIAL

Pinakini Super Market, Trunk Road, Nellore

వివాహాది శుభకార్యములకు కంప్యూటరైజ్డ్ వీడియో కవరేజ్ చేయబడును.

**30-11-1988 నేడే "మా కొండయ్యకు"**

## స్మృత్యంజలి - భాష్పాంజలి



పోయినేడు యీ తుఫాన్ నెల పన్నెండు
మా గుండెల్లో తూఫాన్ రేపిందు
ఆ నిరుపేద తలిదండ్రుల బాలచంద్రుండు
ఆ గుండెల్లో కన్నీటిని ఎవ్వరు ఆంపిదు
ఆ భార్యాబిడ్డల ఆనందాన్ని దైవం దూరం చేసిందు

ఏమైపోయావోయ్, ఎక్కడికెళ్ళావోయ్ "కొండు"
మరచిపోలేదోయ్ మేము నీ అభిమానపు మెండు
దోచుకొన్నాడోయ్ ఆ దేవుడు మా అభిమానపు చెండు
నీవు దూరమైనావన్న వాక్యము మా మనస్సును చీల్చిచెందు
అయినా కలకాలం నువు మాగుండెల్లోనే నిండివుండు

## వరికూటి మాలకొండయ్య

అసిస్టెంట్ ఇంజనీరు - థర్మల్ స్టేషన్, నెల్లూరు

"శ్రద్ధాంజలి"తో

ఎన్నటికీ నిన్ను మరువలేని నీవాళ్ళు.

---

## •• స్మృత్యంజలి

మా అభివృద్ధికి కారకులు
నిరంతరం మా హృదయాలలో
నిలిచిపోయిన

## ఈతముక్కల రామిరెడ్డిగారు

బుచ్చిరెడ్డిపాళెం

ద్వితీయ వర్థంతి 25-11-88 తేది

వారికి శ్రద్ధాంజలి ఘటిస్తూ

-కుటుంబ సభ్యులు



జననం : 1898 మరణం : 1986

# • కన్నీటి నీరాజనం •



నా చిన్ని ప్రపంచాన్ని చీకటిమయంచేసి
అర్ధాంతరంగా నిష్క్రమించిన నా భర్త, సహృదయుడు

## శ్రీ కూకటి పేరారెడ్డిగారికి

చెమ్మగిల్లిన కనులతో, బరువెక్కిన హృదయంతో
అశృతర్పణం అర్పించుకుంటున్నాను.

కూకటి రాజేశ్వరమ్మ



"హై...హై...నాయకా"లో నరేష్, శ్రీభారతి

# చెత్త అయితే చిరంజీవి చిత్రానికైనా చెత్తబుట్టే గతి!

చిరంజీవి, రాఘవేంద్రరావుల కాంబినేషన్‌లో మారిషస్ లాంటిచోట్ల ఔట్‌డోర్ షూటింగ్‌లతో అత్యధిక వ్యయంతో తయారై అంచనాన్ని ఎక్కువరేటుకు అమ్ముడుపోయిన "యుద్ధభూమి" చిత్రం విజయం సాధించలేకపోవడంతో ఎందరో కొనుగోలుదారుల గుండెల్లో బాంబులు పడ్డట్లయింది. భారీచిత్రాలుతీసే కొందరు నిర్మాతల పాదాలకింద భూమి కంపించినట్లయింది. ఖర్చు ఎక్కువ-పస తక్కువవున్న చిత్రాలు ఎంతటి కొమ్ములుతిరిగినవారితో తయారైనా తిప్పుగొట్టడం మన ప్రేక్షకులకు ఇది కొత్తగాదు. అందుకే భారీచిత్రాలంటే అటోక అకర్షణగా భావించటంలేరెవరూ. కాని, మసిపూసి మారేడుకాయచేస్తే, కొనుగోలుదారులుమాత్రం నిర్మాతల వలల్లో పడిపోతున్నారు. చెట్టుపేరుచెప్పుకొని, కాయలమ్ముకునేరోజులు ఎంతకాలం వుంటాయి?

కమర్షియల్ సినిమాల పేరుతో కేవలం

> యుద్ధభూమి
> మంచి
> గుణపాఠం!

డాన్సులకు, ఫైట్స్‌కి పరిమితం చెయ్యకుండా కథకుని సృజనాత్మకమైన ఇతివృత్తాలతోనే తీస్తున్న పొరుగు చిత్ర నిర్మాతలనుంచి మనం తెలుసుకోవలసింది ఎంతైనావుంది. ఒక్క మలయాళ చిత్ర రంగంలోతప్ప దాదాపు మిగతా అన్ని భాషల చిత్రాలలోనూ క్రియేటివిటీ తగ్గిపోయింది. అందుకే మలయాళ చిత్రాలెన్నింటినో వెంటవెంటనే ఇతర భాషల్లోకి రీమేక్స్ చేస్తున్నారు. మన నిర్మాతలు కూడా మలయాళ చిత్రాలకోసం ఎగబడుతున్నారు.

ఏదిఏమైనా మన నిర్మాతలు ఇకనైనా తప్పుతెలుసుకోవాలి. అప్పటికప్పుడు హడావిడిగా ఏదోఒకటి తీస్తు దులిపేయాలన్న ధోరణిమాని, చిత్రనిర్మాణానికి పునాది అయిన కథగురించే దృష్టినంతా కేంద్రీకరించాలి. ★

## జనార్ధనరెడ్డికి కృష్ణకితాబు!

ప్రధాని రాజీవ్‌గాంధీ తమిళనాడు పర్యటన సందర్భంలో మద్రాసుకు వచ్చినప్పుడు ఆయన్ని నవంబర్ 19 ఉదయం రాజ్‌భవన్‌లో హీరో కృష్ణ కలుసుకున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ (ఐ)పార్టీ ప్రచారం గురించి, మరికొన్ని ముఖ్యమైన విషయాలను గురించి మాట్లాడారు. "రాష్ట్ర పి. సి. సి. అధ్యక్షుడిగా నేదురుమల్లి జనార్ధనరెడ్డి నియామకంపై మీ అభిప్రాయమేమిటి?"అన్న ప్రధానిప్రశ్నకు "ఆయన అన్నివిధాలా అర్హుడు, సమర్థుడు. ఆయన అధ్వర్యంలో పార్టీపరిస్థితి మరింత మెరుగుపడుతుందన్న నమ్మకముంది" అన్నారు కృష్ణ.

> మద్రాసు
> సినిమా
> వార్తలు

### ప్రాణాంతకమైన హీరో అభిమానం

చిరంజీవి సినిమా పాటను నాగార్జున అభిమాని సరిగా పాడలేకపోవడంతో "నీకు పూర్తిగా రానప్పుడు ఆ పాటను నువ్వెందుకు పాడావు?" అని చిరంజీవి అభిమానులు, బాలకృష్ణ అభిమానులు కలిసి అడిగారు. "మీ గురువుగారి పరువుపోవాలనే అలా పాడాను" అన్నాడు నాగార్జున అభిమాని. దీంతో పెద్దగొడవ బయలుదేరింది. ప్రక్కనున్నవారు ఇద్దరినీ శాంతింపచేశారు.

ఇది కుందారం గ్రామంలో పౌరాణిక నాటక ప్రదర్శన సందర్భంగా ఏర్పాటు చేసిన వేదికపై జరిగిన గొడవ.

ఈ గొడవ అంతటితో ఆగలేదు.

ఆ మర్నాడు నాగార్జున అభిమాని తెంగుడు లక్ష్మిని చిరంజీవి అభిమాని కలిశెట్టి సూర్యారావు తలమీద బలంగా గాయపరచడంతో తెంగుడు లక్ష్మి రాజాంహాస్పిటల్‌కు తరలిస్తుండగా అక్కడ మృతి చెందాడు. నిందితుడు సుబ్బారావుతోపాటు మరో అయిదుగురు ఖైదుచేయబడ్డారు.

కోటీశ్వరులైన హీరోలు ఎక్కడో

—తరువాయి 18వ పేజీలో


National నిప్పో స్పెషల్

నిప్పో స్పెషల్ ఎప్పుడూ సరికొత్తగా 'టాప్‌సీల్'తో నాణ్యతకి సంబంధించిన I.S.I. చిహ్నంతో వస్తుంది. టాప్‌సీల్ వున్న మొట్టమొదటి పేపర్ క్లాట్ బ్యాటరీ నిప్పో స్పెషల్. ప్రపంచ ప్రసిద్ధి చెందిన మట్సుషిటు ఎలక్ట్రిక్ - జపాన్ వారి (నేషనల్ పానసోనిక్ టెక్నిక్స్ ప్రొడక్ట్స్ తయారీ దారులు) సాంకేతిక విధానంతో తయారు చేయబడి, అత్యుత్తమంగా పని చేస్తుంది. దీర్ఘకాలం మన్నుతుంది.




National నిప్పో స్పెషల్

ప్రపంచ ప్రసిద్ధి చెందిన
జపాన్‌లోని మట్సుషిటా ఎలక్ట్రిక్ వారి
సాంకేతికవిధానంతో తయారుచేయబడింది

Sudhakar Medicals
సుధాకర్ మెడికల్స్

## • శ్రద్ధాంజలి •

స్వర్గీయ కూకటి కోదండరామరెడ్డిగారి కుమారుడు

పేదలపెన్నిధి, సహృదయుడు

# శ్రీ కూకటి పేరారెడ్డిగారు

## 15-11-88 తేది దేవుని సన్నిధి చేరినారు.

వారి ఆత్మకు దైవసన్నిధిన చిరశాంతి ప్రసాదించమని, ఉత్తరజన్మ ఇంకను ఉత్తమజన్మ కలగాలని, ప్రార్థిస్తూ, వారికి ప్రగాఢ శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము.

వారి ఉత్తరక్రియలు

## 27-11-88 తేది ఆదివారం శిలాప్రతిష్ఠ
## 28-11-88 తేది సోమవారం శిలోద్వాసన

నెల్లూరు, గాంధినగర్‌లో మా స్వగృహమున జరుగును. కావున బంధు మిత్రులు తెలియగోరుతాము.

-కూకటి రాజేశ్వరమ్మ, కుటుంబ సభ్యులు



శ్రీ కూకటి పేరారెడ్డిగారు



దానధర్మాలలో మాకు కీర్తి తెచ్చిన

మా ఇలవేల్పు, మమ్మల్ని కంటికి రెప్పలా కాపాడిన

# శ్రీమతి సన్నపురెడ్డి కామాక్షమ్మగారు

## 18-11-88 తేది శుక్రవారం స్వర్గస్తురాలైనది.
## 27-11-88 తేది ఆదివారం పెద్దకర్మ

చిన్న చెరుకూరులో జరుగును.

కుమారులు-కోడళ్ళు :

సన్నపురెడ్డి దశరథరామిరెడ్డి-హైమావతమ్మ

సన్నపురెడ్డి శ్రీనివాసులురెడ్డి-జయలక్ష్మమ్మ

మనుమలు :

సురేంద్ర-అనిత; సురేష్-రాణి; వెంకటకృష్ణ-హైమావతి; సుధీర్

మనుమరాలు : సురేఖ-నరేంద్ర

తమ్ముళ్లు : మారంరెడ్డి రమణారెడ్డి, చంద్రశేఖరరెడ్డి

చెల్లెళ్లు : కాంతమ్మ, వనజాక్షమ్మ, లీలావతమ్మ

Edited, Published & Printed by N. Dolendra Prasad at the Zamin Ryot Press, Nellore - 524 001